




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
23-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 202

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# అరాద్, డిమోనా నగరాలపై ఇరాన్ దాడులు

- నతాంజ్ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారం
- అడ్డుకోవడంలో విఫలమైన ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్
- 180 మందికి గాయాలు, పలువురి పరిస్థితి విషమం
- గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపైనా ఇరాన్ దాడులు
- ఉత్తర ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా తీవ్ర దాడులు, ఒకరి మృతి

దుబాయ్/టెహ్రాన్/జెరూసలేం: పశ్చిమాసియా యుద్ధ జ్వాలలు నానాటికీ విస్తరిస్తున్నాయి. దాడులు, ప్రతిదాడులతో ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు దద్దరిల్లిపోతున్నాయి. యుద్ధం ఆదివారం 23వ రోజుకు చేరుకుంది. నతాంజ్ అణు కేంద్రంపై దాడులకు ప్రతీకారంగా ఇరాన్ సైన్యం హెజ్‌బోల్లా మిలిటెంట్లతో కలిసి ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. నెగెవ్ ఎడారిలోని ఇజ్రాయెల్ ప్రధాన అణు పరిశోధన కేంద్రమే లక్ష్యంగా దాడులకు దిగింది.

# నేడే రైతు భరోసా నిధులు



2లో

- రైతుల ఖాతాల్లోకి జమ కానున్న పెట్టుబడి సాయం
- సిద్దిపేట జిల్లా నర్మెట్టలో విడుదల చేసిన ముఖ్యమంత్రి
- ఈసారి మూడు విడతలుగా రైతు భరోసా నిధులు
- తొలి విడతలో 70 మందికి రూ.3600 కోట్ల సాయం

తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. యాసంగి సీజన్ కు సంబంధించి రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఈ నిధులను విడుదల చేశారు. సోమవారం రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఈసారి మూడు విడతల్లో



## అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా?

# ఊడుతుందా?

- గవర్నర్ కోర్టులో బంతి
- ఏప్రిల్ నెలాఖరులోగా ఎమ్మెల్సీ అయితే సేఫ్
- లేకుంటే కష్టమే

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**తెలంగాణలో ఇప్పుడు అందరి దృష్టి మంత్రి అజారుద్దీన్ పై ఉంది. మొన్ననే ఆయన మంత్రి అయ్యారు. అయితే ఆయన చట్టసభల్లో సభ్యుడు కారు. కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ఆయనను మంత్రివర్గంలోకి తీసుకున్నారు సీఎం రేవంత్. అయితే ఆ ఎన్నికల్లో అది వర్కౌట్ అయింది. ముస్లిం ఓటు బ్యాంకు పై ప్రభావితం చేసింది. కానీ ఇప్పుడు అసలు సమస్య అజారుద్దీన్. ఎందుకంటే మంత్రిగా ఎన్నికైన ఆయన ఆరు నెలల లోపు చట్టసభల్లో సభ్యుడు కావాలి. ఆ ఆరు నెలలు ఇప్పుడు సమీపిస్తోంది. ఏప్రిల్ నెలాఖరకు ఈ గడువు పూర్తి కానుంది.


2లో



## శ్రీలంకలో ఇంధన మంటలు

25% మేర ధరలు పెంచిన ప్రభుత్వం

# తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం




- కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం
- రాష్ట్రాభివృద్ధికే స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్
- ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు సొసైటీ'ని ఆచరించాలి
- ఐఎ?సబీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు

హైదరాబాద్, : ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు.

2లో

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- కూల్చడం, నాశనం చేయడమే ఆ పార్టీ డీఎన్ఏ
- పేదల ఇళ్లు కూల్చేసి పునరుజ్జీవం అంటే ఊరుకోం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు




హైదరాబాద్: కాళేశ్వరం పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్ష కోట్లు దోచుకుందని.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పేరుతో దోపిడీకి తెగబడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు.

# కోమటిరెడ్డి సైడ్ అయ్యారా? సైడ్ చేశారా?

## గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికి గైర్హాజరు

- హైదరాబాదులో ఉండి కూడా ముఖం చాటేసిన సినిమాటోగ్రఫీ మంత్రి
- డిప్యూటీ సీఎం హవా నచ్చకే?



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసంతృప్తితో ఉన్నారా? కాంగ్రెస్ పార్టీ ఆయనను సైడ్ చేస్తుందా? లేకుంటే ఆయనే సైడ్ అవుతున్నారా? మొన్నటి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం లో ఆయన ఎందుకు కనిపించలేదు? హైదరాబాదులో అందుబాటులో ఉన్న ఎందుకు హాజరు కాలేదు? ప్రోటోకాల్ ప్రకారం సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న ఆయన కార్యక్రమానికి ఎందుకు రాలేదు? తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది.

2లో

# అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా? ఊడుతుందా?

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఎమ్మెల్యేగా కానీ.. ఎమ్మెల్సీగా గాని అజారుద్దీన్ ఎంపిక కావాల్సిన అనివార్య పరిస్థితి ఇప్పుడు ఎదురైంది.

**ముందుగానే ప్రతిపాదనలు..:** అయితే అజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకోక మునుపే ఎమ్మెల్సీగా ఆయన పేరు సిఫార్సులు చేస్తూ గవర్నర్కు ప్రతిపాదనలు పంపించింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయడానికి గవర్నర్ కు పంపడం.. దీనిపై సుప్రీం కోర్టులో కేసు పడిన నేపథ్యంలో మళ్లీ ప్రతిపాదన పంపాల్సి వచ్చింది. రెండోసారి ప్రొఫెసర్ కోదండరాం తో పాటు అజారుద్దీన్ పేరును సిఫార్సు చేశారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న నేపథ్యంలో గవర్నర్ పెండింగ్లో పెట్టారు. గత నెలలో ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని తీర్పు చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరికీ ఎమ్మెల్సీలుగా ఆమోదముద్ర లభిస్తుందని అంతా భావించారు. కానీ అలా జరగలేదు. దీంతో ప్రభుత్వ పెద్దల నుంచి గవర్నర్ పై ఒత్తిడి పెరిగింది. కానీ ఇంతలో గవర్నర్ బదిలీ అయ్యారు. కొత్త గవర్నర్ వచ్చారు.

**కొత్త గవర్నర్ వద్ద పంచాయితీ..:** ఇటీవల తెలంగాణకు కొత్త గవర్నర్ గా శివప్రసాద్ శుక్ల వచ్చారు. ఆయన ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో కాకలు తీరిన యోధుడు. అక్కడి సీఎం యోగి ఆదిత్యనాథ్ తోనే పోటీపడిన నేత. బిజెపి భావజాలం వంట పట్టించుకున్న నాయకుడు. అటువంటి నేతను తీసుకొచ్చి తెలంగాణకు గవర్నర్గా నియమించింది బిజెపి హై కమాండ్. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టెన్షన్ కూడా అదే. ఒకవేళ రకరకాల కొర్రీలు పెట్టి ఎమ్మెల్సీల నియామకాన్ని గవర్నర్ అడ్డుకుంటే మాత్రం మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి ఊడిపోవాల్సిందే. అదే జరిగితే తెలంగాణలో రేవంత్ సర్కార్ నవ్వుల పాలు కావడం ఖాయం. అందుకే అందరి దృష్టి ఇప్పుడు తెలంగాణ మంత్రి అజారుద్దీన్ పై ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అరాద్, డిమోనా నగరాలపై ఇరాన్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

దాని సమీపంలోని అరాద్, డిమోనా పట్టణాలపై బాంబుల వర్షం కురిపించింది. వందల కిలోల వార్హెడ్లతో కూడిన బాలిస్టిక్ క్షిపణులను కూడా ప్రయోగించింది. ఈ ఘటనలో కనీసం 180 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో అత్యాధునిక ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థ ఘోరంగా విఫలం కావడం గమనార్హం. ఇరాన్ దాడిలో ఎవరూ మరణించకపోవడం నిజంగా అద్భుతమేనని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. అరాద్లో ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ యుద్ధంలో అనుకున్న లక్ష్యం కచ్చితంగా సాధిస్తామని తేల్చిచెప్పారు. అంతర్జాతీయ సమాజం తమకు సహకరించాలని కోరారు. తద్వారా యుద్ధం మరింత తీవ్రతరం కావడం తథ్యమని సంకేతాలిచ్చారు. ఇరాన్ బాలిస్టిక్ మిస్సైళ్లు తమ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదించుకుని ఎలా రాగలిగాయన్న దానిపై ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉత్తర ఇజ్రాయెల్లో వైమానిక దాడిలో ఒకరు మృతిచెందారు. ఈ దాడికి పాల్పడింది తామేనని లెబనాన్ హెజ్బొల్లా మిలిటెంట్లు ప్రకటించారు. ఆదివారం ఉదయం ఇజ్రాయెల్లో సైరన్ల మోతలు వినిపించాయి.

**టెల్ అవీవ్పై క్షిపణి దాడులు**

సౌదీ అరేబియా, యూఏఈ సహా ఇతర గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. ఇరాన్ ఆయుధాలను మధ్యలోనే కూల్చివేశామని ఆయా దేశాలు వెల్లడించాయి. ఇరాన్లోని అండిమెష్క్ సిటీ ఆసుపత్రిపై భారీ దాడి జరిగింది. రోగులు, వైద్యులను మరో నగరానికి తరలించారు. ఈ దాడికి ఇజ్రాయెల్ కారణమని భావిస్తున్నారు. హెజ్బొల్లా మిలిటెంట్లు తమ ఆయుధాలను ఇజ్రాయెల్ సరిహద్దుకు తరలిస్తున్నారు.



లెబనాన్లోని ఖస్మియే వంతెనను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. ఉత్తర సరిహద్దుకు సమీపంలోని లెబనాన్ నివాసాలను ధ్వంసం చేయాలని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ తమ సైన్యాన్ని ఆదేశించారు. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్కు ఇప్పటికే వెయ్యి మందికిపైగా మృతిచెందారు. 10 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. హెజ్బొల్లా గ్రూప్ వందలాది రాకెట్లను ఇజ్రాయెల్పై ప్రయోగించింది. ఇజ్రాయెల్లో కీలక నగరం టెల్ అవీవ్పై ఇరాన్ ఆదివారం బాలిస్టిక్ క్షిపణితో దాడికి దిగింది. ఈ దాడిలో పలువురు గాయపడినట్లు తెలిసింది. హోర్ముజ్ నుంచి రాకపోకలు సాగించేందుకు కొన్ని దేశాల నౌకలకు తాజాగా అనుమతి లభించింది. ఇందులో భారత్, జపాన్, చైనా, పాకిస్తాన్, తుర్కియే చమురు నౌకలు ఉన్నాయి.

**ప్రపంచానికి పెనుముప్పు ఇరాన్: నెతన్యాహు**

ఇరాన్ వద్ద అత్యంత ప్రమాదకరమైన మారణాయుధాలు ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదివారం ఆరోపించారు. డీగో గార్సియా దీవిపై జరిగిన దాడిని ప్రస్తావించారు. సుదూరంలో ఉన్న యూరప్ దేశాలపైనా దాడి చేసే సామర్థ్యం ఇరాన్కు ఉన్నట్లు దీన్నిబట్టి తెలుస్తోందని అన్నారు. ప్రపంచానికి ఇరాన్ పెనుముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజలందరి బాగు కోసమే అమెరికాతో కలిసి తాము పోరాడుతున్నామని తేల్చిచెప్పారు. శనివారం రాత్రి రెండు పట్టణాలపై దాడులకు దిగడం అత్యంత దారుణమని మండిపడ్డారు. సాధారణ జనావాసాలను ఇరాన్ టార్గెట్ చేసిందన్నారు. ప్రజలను హత్య చేయాలన్నదే ఇరాన్ అసలు ఉద్దేశమని విమర్శించారు. అదృష్టవశాత్తూ ఈ దాడుల్లో ఎవరూ చనిపోలేదని వ్యాఖ్యానించారు.

**హోర్ముజ్ను తెరవకుంటే వినాశనమే: ట్రంప్**

హోర్ముజ్ నుంచి నౌకల రాకపోలకు అడ్డంకులు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ను హెచ్చరించారు. జలసంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవాలని తేల్చిచెప్పారు. తమ మాట వినకపోతే ఇరాన్కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఇరాన్లోని విద్యుత్ కేంద్రాలను, ఇతర సదుపాయాలను సర్వనాశనం చేస్తామని తేల్చిచెప్పారు. ట్రంప్ హెచ్చరికపై ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ గలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. తమ జోలికి రావొద్దని సూచించారు. తమ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక సదుపాయాలపై దాడి చేస్తే హోర్ముజ్ను పూర్తిగా మూసివేస్తామని తేల్చి చెప్పారు.



## ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై అవగాహనకు రైతుల పర్యటన..

ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య: ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన రైతులు ప్రజా పాలన భాగంగా నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు బయలుదేరిన రైతులు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమంపై రైతుల్లో విశేష ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా రైతులు ఆయిల్ ఫామ్ మరియు వ్యవసాయ ప్రదర్శనలను సందర్శించనున్నారు. అలాగే టీజీ ఆయిల్ షెడ్ ఫామ్ కర్మాగారం ప్రారంభోత్సవంలో పాల్గొనడంతోపాటు రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని ప్రత్యేకంగా వీక్షించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడమే లక్ష్యంగా అధికారులు మరియు రైతులు కలిసి ఈ పర్యటనకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, అగ్రికల్చర్ ఏడి శ్రీనివాస్, భార్గవి, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకు నాగరాజ్, వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సైడ్ అయ్యారా? సైడ్ చేశారా?

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, ప్రభాత సూర్య : ఉగాది నాడు రవీంద్రభారతిలో గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు హాజరయ్యారు. కానీ ప్రోటోకాల్ ప్రకారం సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాకపోవడం మాత్రం కొత్త చర్చకు దారితీస్తోంది.

**స్థానికంగా ఉన్నా.. :** హైదరాబాదులో అందుబాటులో ఉండి కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాకపోవడం పై అనేక రకాల చర్చ నడుస్తోంది. ఆహ్వాన పత్రిక విషయంలో తన ప్రాధాన్యత తగ్గించడం పైనే ఆయన అసంతృప్తికి గురైనట్లు ప్రచారం నడుస్తోంది. సినిమాటోగ్రఫీ మంత్రిగా ముఖ్య అతిథిగా తన పేరు ఉండాల్సిన చోట.. కేవలం అతిథిగా మార్చడం పైనే ఆయన అసంతృప్తికి లోనట్టు సమాచారం. పైగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రాధాన్యం ఇవ్వడంపై కూడా ఆయన ఆవేదనతో ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. ఇటీవల సినీ వ్యవహారాలన్నీ డిప్యూటీ సీఎం చాంబర్ నుంచి జరుగుతుండడం పై కూడా ఆయన ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తనకంటే ఎక్కువగా డిప్యూటీ సీఎంనే సంప్రదిస్తుండడంపై కూడా కోమటిరెడ్డి కీనుక వహించినట్లు తెలుస్తోంది. కేవలం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖ విషయంలో మితిమీరిన జోక్యం చేసుకోవడానికి తట్టుకోలేక కార్యక్రమానికి గైర్హాజరైనట్లు తెలుస్తోంది.

**సీనియర్ మోస్ట్ లీడర్..:** కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ మోస్ట్ లీడర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఉమ్మడి నల్గొండలో మంచి పట్టున్న నాయకుడు కూడా. అయితే అటువంటి నేతను కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. గడిచిన మూడేళ్ల కాలంలో వెంకటరెడ్డి చుట్టూ అనేక రకాల వివాదాలు చుట్టుముట్టాయి. మొన్న మధ్యన ఓ మహిళ అధికారిని విషయంలో సైతం తప్పుడు ప్రచారం చేశారు. ఆ సమయంలో చాలా బాధపడ్డారు వెంకట్ రెడ్డి. ఇక రాజకీయాలు చేయను అన్నంత స్థితికి వచ్చేసారు. అయితే డిప్యూటీ సీఎం పార్టీ విక్రమార్కతో ఆయనకు కోల్డ్ వార్ జరుగుతున్నట్లు ప్రచారం ఉంది. తన రాజకీయ ప్రత్యర్థులతో సన్నిహితంగా మెలుగుతున్నారన్న ఆవేదన కూడా ఉంది. మరోవైపు త్వరలో మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పదవి తొలగిస్తారు అన్న ప్రచారం కూడా తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఉంది. ఈ కారణాలతోనే ఆయన అసంతృప్తితో ఉన్నారని.. అందుకే తన సొంత శాఖలో జరిగిన కార్యక్రమానికి హాజరు కాలేదని ప్రచారంలో ఉంది. అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# నేడే రైతు భరోసా నిధులు

(మొదటి పేజీ తరువాయి)

భరోసా నిధులు అందనున్నాయి. తొలి విడతలో దాదాపు రూ. 3,600 కోట్ల మొత్తాన్ని 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే రైతు భరోసా నిధుల విడుదలను ప్రారంభించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వేదికపై నుంచే ల్యాప్ టాప్ లో మీట నొక్కి నిధులను విడుదల చేశారు. రాష్ట్రంలోని రైతులందరికీ సోమవారం నుంచి వారి ఖాతాల్లో చేరనున్నాయి. అయితే ఈసారి మొత్తం మూడు విడతల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులోనూ ఆసక్తికరమైన విధానాన్ని అనుసరించనున్నారు. దీని ప్రకారం.. తొలి విడతలో ఒక ఎకరం భూమికి రైతుభరోసా సాయం అందజేయనున్నారు. అంటే.. ఒక రైతుకు ఎన్ని ఎకరాలున్నా సరే తొలి విడతలో ఎకరానికి మాత్రమే సాయం అంధజేస్తారు. ఆ తరువాత రెండో విడతలో ఎన్ని ఎకరాలు అని నిర్ధారిస్తే ఒక్కో రైతుకు అన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం అందిస్తారు. కాగా, తొలి విడతలో ఆదివారం దాదాపు రూ. 3,600 కోట్ల మొత్తాన్ని 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రేపటిలోగా రైతుల ఖాతాలోనూ 'రైతు భరోసా' నిధులు జమ అవుతాయని చెప్పారు. మిగిలిన రూ. 5,400 కోట్లను మరో రెండు విడతలలో విడుదల చేయనున్నట్టు తెలిపారు. మరో 20 రోజులలో రూ. 2,700 కోట్లు, ఆ తర్వాత 20 రోజుల్లో మరో రూ. 2,700 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్టుగా చెప్పారు. మొత్తంగా 45 రోజులలో రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని తెలిపారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని చెప్పారు. రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు ఖాతాల్లో జమ చేస్తుంది. మొత్తంగా మూడు విడతలలో రాష్ట్రంలోని 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ. 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ చేయనున్నట్టుగా తెలిపింది. ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన తర్వాత... దరఖాస్తు సమయంలో రైతులు సమర్పించిన మొబైల్ నంబర్లకు మెసేజ్లు వస్తాయి. తద్వారా రైతులు తమ అకౌంట్లలో రైతు భరోసా నిధులు పడ్డాయో? లేదో? చెక్ చేసుకోవచ్చు. లేకపోతే బ్యాంక్ స్టేట్మెంట్ చెక్ చేసుకోవడం ద్వారా కూడా తమ అకౌంట్లలో నిధులు జమ అయ్యాయా? లేదా? అనేది తెలుసుకునే వీలు ఉంది.

# శ్రీలంకలో ఇంధన మంటలు

కొలంబో: పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం ఆదివారం ఇంధన ధరలను 25 శాతం మేర పెంచింది. ఈ పెంపు వారంలో రెండోసారి కాగా, మార్చి ఒకటో తేదీ తర్వాత మూడోసారి కావడం గమనార్హం. నూతన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో, కనీసం 20 శాతం మేర ఇంధన వినియోగం తగ్గుతుందని అంచనాలున్నాయి. ఆటో డీజిల్ లీటరు ధర ప్రస్తుతమున్న రూ.303 నుంచి 26.1 శాతం మేర పెరిగి రూ.382కు చేరుకుంది. సూపర్ డీజిల్ రూ.353 నుంచి రూ.443కు, కిరోసిన్ రూ.195 నుంచి 30.8 శాతం మేర పెరిగి రూ.255కు, అదేవిధంగా, పెట్రోల్ 25.6 శాతం మేర పెరిగి రూ.398కి చేరుకుంది. ఇంధన ధరలు ఆకాశాన్నంటుతుండటంతో దేశం 2022నాటి ఆర్థిక సంక్షోభాన్ని మరోసారి చవిచూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 1948లో స్వాతంత్ర్యం పొందాక మొట్ట మొదటిసారిగా శ్రీలంక అప్పులు చెల్లించలేని స్థితిలో సార్వభౌమ డిఫాల్టర్గా ప్రకటించారు. ఇంధన ధరలు పెరిగిన కారణంగా 90 శాతం మేర బస్సులను తిప్పే పరిస్థితులు లేవని ప్రైవేట్ బస్సు సంస్థల నిర్వాహకులు ప్రకటించారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

దీనివల్ల చివరకు తెలంగాణ మూసేసే పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవంపై ఆదివారం ఓ హోటల్లో జరిగిన చర్చా కార్యక్రమంలో రాంచందర్రావు మాట్లాడుతూ పెన్షన్లకు, ఉద్యోగుల జీతాలకు, రైతు భరోసాకు, ప్రభుత్వాన్ని నడిపేందుకు పైసల్లేవంటూ నిత్యం మాట్లాడే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి.. మూసీ ప్రక్షాళనకు మాత్రం రూ. లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారని ప్రశ్నించారు. అప్పు చేసి సొమ్ము తీసుకొచ్చి, ఆ అప్పు భారాన్ని సామాన్యులపై వేస్తే బీజేపీ ఊరుకోదని హెచ్చరించారు. 55 కి.మీ. మూసీ సుందరీకరణకు ముందుగా రూ. 5 వేల కోట్లు వ్యయం అవుతుందని చెప్పి తీరా సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) ప్రజెంటేషన్ రోజున రూ. 7 వేల కోట్లు అవుతుందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని వృథా చేసే పనులను బీజేపీ అడ్డుకుంటుందని రాంచందర్రావు చెప్పారు. డీపీఆర్ ప్రకటన రోజున 10 వేల ఇళ్లు స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని సీఎం వివరించారని.. కానీ అసెంబ్లీలో మాత్రం కేవలం 1,400 ఇళ్లను కూల్చాల్సి వస్తుందని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. కూల్చడం, నాశనం చేయడమే కాంగ్రెస్ డీఎన్ఏ అని దుయ్యబట్టారు. 50 మీటర్ల వరకూ మూసీ బఫర్ అని నిర్ధారించిన ప్రభుత్వానికి.. నార్సింగి వద్ద మూసీలోనే కడుతున్న బహుళ అంతస్తుల భవనం కనిపించడం లేదా అంటూ విమర్శించారు.

## ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు!

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆదివారం మరో అరుదైన మైలురాయికి చేరుకున్నారు. స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా కొనసాగిన నాయకుడిగా రికార్డుకెక్కారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా నిరాటంకంగా 8,931 రోజులపాటు పదవిలో కొనసాగారు. ఈ విషయంలో సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ తిరగరాశారు. చామ్లింగ్ సీఎంగా 8,930 రోజులపాటు పదవిలో కొనసాగారు. ఆదివారంతో మోదీ 8,931 రోజుల పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్నారు. ప్రభుత్వాధినేతగా 8,931 రోజుల పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్న కేంద్ర మంత్రులు తదితరులు అభినందనలు తెలియజేశారు. "ప్రధాని గత 24 ఏళ్లకుపైగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా దేశం కోసం, ప్రజల కోసం పని చేస్తున్నారు. ఇది ఆయన అంకితభావానికి నిదర్శనం. 'మోదీ యుగం' దేశ రూపురేఖలనే మార్చివేసింది. ఈ 8,931 రోజుల ప్రస్థానం దేశం పట్ల ఆయన నిబద్ధత, ప్రతి పౌరుడి పట్ల ఆయన చూపే అసమాన సేవానిరతికి ప్రతీక" అని హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

## తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం

అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే.. 1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎ?సబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.

# బీసీలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం: బూడిద భిక్షమయ్య గౌడ్





**ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మొదటి నుంచే మోసం చేస్తోందని ఆరోపించారు.బీసీల అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. సంవత్సరానికి రూ.20 వేల కోట్ల ఇస్తామని, బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించినప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ రిజర్వేషన్ అమలు అయితే విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి జాతీయ స్థాయిలో కూడా ప్రతిపాదన తీసుకెళ్తామని హామీ ఇచ్చినా ఆచరణలోకి రాలేదన్నారు. బీసీ ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పినా, స్థానిక సంస్థల ఎన్నికలను ఆ హామీ లేకుండానే నిర్వహించారని విమర్శించారు.మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు తగిన రిజర్వేషన్ ఇవ్వకుండా ముందుకు వెళ్లడం అన్యాయమని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గొల్ల, కురుమలు, ముదిరాజులు, నేత కార్మికుల వంటి వర్గాలకు ప్రత్యేక పథకాలు, బడ్జెట్ కేటాయించిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, బీసీ మంత్రులు ఉన్నా వారికి సరైన గౌరవం లేదన్నారు. రైతుబంధు పథకాన్ని కూడా ఒక ఎకరం వరకే పరిమితం చేస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలు 56 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన స్థాయిలో ఎమ్మెల్యేలు, మంత్రిపదవులు ఇవ్వలేదన్నారు. బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జరిగిన అన్యాయానికి వారు తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఒకటవ వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్, నాయకులు మొరిగాడి వెంకటేష్ గౌడ్, పాసి కంటి శ్రీనివాస్, చింతకింది మురళి, ఆడెపు బాలస్వామి, జెల్లి నరసింహులు, రచ్చ రామ్ నరసయ్య, జూకంటి ఉప్పలయ్య, బిజని మధు, వివిధ మండల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష ...?

### ఈ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండ వివక్షత చూపిన రేవంత రెడ్డి ప్రభుత్వం

### ఇప్పటికైనా 500 కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ




**భువనగిరి, మార్చి 22(ప్రభాత సూర్య):** బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష ఉన్నదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో ప్రాజెక్టు కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండ వివక్షత చూపిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించినారు. ఇప్పటికైనా ప్రాజెక్టు పూర్తి కోసం, నిర్వాసితుల నష్టపరిహారం కోసం తక్షణం 500 కోట్ల రూపాయలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం ఇంటింటి సమస్యల అధ్యయనంలో భాగంగా గ్రామంలోని గ్రామ సర్పంచ్ రాంపల్లి కృష్ణ, ఉప సర్పంచ్ అందె మల్లేశం, మాజీ సర్పంచ్ మాకొల్ల సత్యంకు కరపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టు సుమారుగా 10 మండలాల్లోని లక్ష ఎనబై వేల (1.80) ఎకరాలకు పైగా సాగు భూమికి నీరు అందించేందుకు ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టు కేవలం 500 కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తయితుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో ఒక్క రూపాయి కూడా ప్రాజెక్టుకు విడుదల చేయలేదని విమర్శించారు. ప్రాజెక్టులో ఉన్న ఆ కొన్ని నీళ్లు ఈ ప్రాంతపు రైతాంగానికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు ఆనాడు వైయస్సార్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని తెలుపుతున్నారు కానీ గత ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన ప్రాజెక్టు మీరెందుకు మిగతా పది శాతం నిధులు కేటాయించి పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. పూలు జల్లడం, కొబ్బరికాయలు కొట్టడం కాకుండా అసెంబ్లీలో బస్వాపురం ప్రాజెక్టుకు జరుగుతున్న అన్యాయంపై గలమెత్తి నిధులు వచ్చే విధంగా ఆందోళన చేపట్టాలని జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలను నర్సింహ కోరినారు. ఇప్పటికైనా ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోతున్న రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మాటలను నమ్మకుండా ప్రాజెక్టు పూర్తి సాయి నిర్మాణం కోసం, నిర్వాసితులకు రావలసిన నష్టపరిహారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన

### మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,మార్చి22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండోసారి ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షులు,బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అందుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా,స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ , పీజీఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పలు మంది ప్రజలు రక్తదానం చేసి, సమాజానికి గొప్ప సేవ చేశారు.అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ముఖ్య నాయకులు వీ . జగదీశ్వర్ గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, రఘునందన్ రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్.హరికృష్ణ, ఓబీసీ స్టేట్ సెక్రటరీ.రాజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కే.శంకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు.ఎమ్.ప్రీతమ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు. మౌళి, ఎన్ ఎస్ యూ ఐ శేరిలింగంపల్లి ప్రతినిధి డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ మరియు కాంగ్రెస్ యువజన నాయకులు తదుపరులు పాల్గొన్నారు.



## వట్టిపల్లి గ్రామంలో ఘనంగా జల దినోత్సవం

**మర్రిగూడ మార్చ్ 22 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో ని వట్టిపల్లి గ్రామంలో 99 రోజుల ప్రణాళిక లో భాగంగా వట్టిపల్లిలో జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూఎస్ ఏ ఈ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం నీటిని పొదుపుగా వాడాలి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష వాడ బిక్షమయ్య, ఉప సర్పంచ్ దగ్గుల లింగస్వామి, అధికారులు శాంతకుమారి, వెంకటయ్య నీటి సంరక్షణ పై గ్రామ ప్రజలకు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి

### అమెరికా యుద్ధోన్మాదానికి స్వస్తి చెప్పాలి

### సీపీఐ(ఎం) మాజీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి



**సశీస్థాన్ నారాయణపురం, మార్చి 22(ప్రభాత సూర్య ):** యుద్ధోన్మాదం తో అమెరికా,ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని,పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్,ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజిమన్ నేతనుహు ప్రపంచ రౌడీ ల లాగ ఇరాన్ పై దుర్మార్గంగా యుద్ధం చేస్తున్నారన్నారు.ఇరాన్ పై జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు.ఇరాన్ అధ్యక్షుడు ఖమేని ని చంపినా మోడీ ఖండించలేని ధ్వర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. యుద్ధాల వల్ల పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచడం వల్ల దేశ ప్రజలు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా చిరు వ్యాపారస్తులు ఉపాధి కోల్పోతున్నారన్నారు.పెంచిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు జనగల నర్సింహా,గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, గుండులింగాస్వామి,జనిగల పద్మ, ఉప్పల పెల్లి బాలు, గుండు నర్సింహా, బి. నర్సిరెడ్డి,వెంకటేష్, ప్రభాకర్,గుండు జంగయ్య, రామాంజయ్య, గంగాదేవి పుష్పమ్మ, బి. పుష్పమ్మ, దశరత, జె.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జన జాగరణ జాతరను విజయవంతం చేయాలి..

### మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు( మాస్) కటకం నర్సింగ్ రావు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏప్రిల్ 19వ తేదీన నిర్వహించే బీసీ జన జాగరణ జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అగ్రవర్గాలకు వ్యతిరేకం కాదు... బీసీల ఐక్యత ఆత్మగౌరవం కోసం పోరాటాలు చేస్తున్నామని అన్నారు. పార్టీ సిద్ధాంతాలతో పని లేకుండా ఆర్ఎస్ఎస్ నుంచి రాడికల్ భావజాలమున్న బీసీలందరూ కుల రక్షణకు ఒక్కటి కావాల్సిందేనని అన్నారు. ఏ పార్టీకి అనుబంధంగా ఏ వ్యక్తులకు అనుకూలంగా ఉండబోమని స్పష్టం చేశారు. ఆలోచనకు అనుగుణంగా ముందుకు కేవలం మన ఆలోచన అనుగుణంగానే ముందుకు సాగుతుంది మాస్ అని అన్నారు. బీసీలలో వెనకబడిన వర్గాలు ముందుకు వచ్చి మాస్ ఆలోచన అందిపుచ్చుకోవాలని ఉన్నారు. బీసీలకు అత్యంత గౌరవమైన కుల వృత్తులను ప్రదర్శించి ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఆట,పాట, మాటతోనే ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ గోద మల్లికార్జున్ గౌడ్,మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పల వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సికిలమెట్ల ప్రభాకర్, నరేందర్, విడం సాయి కిషోర్ నేత తదితరులు పాల్గొన్నారు.



# ఎస్. వై. ఎం. ఎస్. ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ముదిరాజ్ ....

**ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య:** సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ(సైనిక గ్రూప్) స్థాపించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం,జిల్లా కమిటీ సభ్యులు కలిసి సంస్థ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థాపకులు,చైర్మన్ డాక్టర్ అరిగే లోకేష్ ముదిరాజ్ రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థ వాట్సాప్ మాధ్యమం ద్వారా స్టేట్,సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు చదివే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కవాతు శిక్షణ,బుక్స్,ఆన్లైన్ క్లాసెస్ చెబుతూ ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 175 మందికి పైగా అభ్యర్థులను ఆర్మీ, పారామిలిటరీ,నేవీ,ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేలా చేసిందని ,అని ఇంకా మునుముందు తమ సంస్థ సేవలను నిరుపేద కుటుంబం నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నిజాయితీగా సన్నద్ధమయ్యే అభ్యర్థులకు చేరువ అయ్యేలా చేస్తామని తెలిపారు. త్వరలోనే ఎస్ వై ఎం ఎస్ ఆప్ ను సృష్టించి అభ్యర్థులకు సులభమైన మార్గం ద్వారా ఉన్నచోటే చదువుకోవడానికి వీలుగా ఆప్ ను తీసుకువస్తాం అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్,జాయింట్ సెక్రటరీ నితీష్,రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ ముదిరాజ్,వీరన్న,మహేష్ మరియు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు విక్రమ్ ఆదిత్య,ప్రవీణ్ నాయక్,నర్సింగ్, జ్యోతి,సంతోషిణి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఇంట్లో దూరి నగదు చోరీ



**మర్రిగూడ మార్చ్ 22 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి 50వేల రూపాయలు నగదు పట్టుకెళ్లారు బాధితులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి మర్రిగూడ ఎస్ఐ చేరుకొని దర్యాప్తు కొనసాగించి కేసు నమోదు చేపట్టినట్లు ఎస్సై మునగాల కృష్ణారెడ్డి తెలియజేశారు , గ్రామాలలో రాత్రిపూట పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

# వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

## వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కుంచం వెంకటకృష్ణ



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకట కృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలకు బడ్జెట్లో కేవలం రూ.50కోట్లు మాత్రమే కేటాయిచడం శోచనీయమన్నారు. అవి ఏమాత్రం సరిపోవని, వెంటనే సవరించి బడ్జెట్లో వడ్డెర వృత్తిదారులకు రూ.3వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 4వేల సొసైటీలు ఉన్న వడ్డెర వృత్తిదారులకు నిధులు మంజూరు చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు పింఛన్లు మంజూరు చేయాలన్నారు.వడ్డెర వృత్తిదారులకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కాళ్లు, చేతులు విరిగిపోయిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ మార్చి 22:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అనునిత్యం పల్లెల ప్రగతికి కృషిచేస్తూ గ్రామాలలో కావాల్సిన మౌలిక వసతులు సీసీ రోడ్లు, డ్రైనేజీలను, నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మర్రి ఇలియాస్, గ్రామపంచాయతీ సర్పంచ్ వల్దాస్ సుజాత సురేష్ కార్యదర్శి కోడిరెక్క శైలజ, వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో యూత్ స్వచ్ఛభారత్...

## యువత సామాజిక సేవ కు ముందు ఉండాలి .. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ..






ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో మేరా యువ భారత్ నల్గొండ సహకారంతో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రపంచ మంచినీటి పొదుపు దినోత్సవం , స్వచ్ఛ భారత్, స్వతంత్ర అమరవీరుల స్మారక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మండలంలో 10 యువజన సంఘాలకు స్పోర్ట్స్ మెటీరియల్ అందించారు. అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు. యువత సామాజిక సేవ చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.స్వతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువత మంచి కార్యక్రమాలు చేయాలని



ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ -నల్గొండ జిల్లా అధికారి రాజేష్,యాదగిరి ,సందీప్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ యువత సామాజిక సేవ కార్యక్రమంలో ముందు ఉండాలని వారి సహకారం ఆలేరు మండల యువతకు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూల నాగయ్య సభ అధ్యక్షతన వహించి వివిధ క్రీడలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వర్లుమండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్, మెగా సుభాష్ యూత్ అధ్యక్షుడు పూల శ్రవణ్ కుమార్, ,బజరంగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వా సాయి.సంతోష్ యూత్ అధ్యక్షుడు రంజిత్,తిలక్ యూత్ అధ్యక్షుడు భాను, రామ్ శివాజీ యూత్ సభ్యులు,వివిధ గ్రామాల యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో ప్రేక్షకులను అలరించిన డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన...

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో శ్రీమతి అంజనా చౌదరి ఆధ్వర్యం లో "సృజన ఉగాది సంబరాలు" రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో శ్రీమతి వడలి లక్ష్మి చే వేణువు కచేరి మరియు డాక్టర్ ప్రసన్న రాణి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, కళింగ నర్తన తిల్లాన, జతిస్వరం, దేవ దేవం భజే, అలరులు కురియగా, తరంగం, బాల కనకయ్య, చక్కని తల్లికి, త్రిమాత కౌతం, నీల మేఘ శరీర, పలుకే బంగారమాయె న, పుష్పాంజలి, కృష్ణ శబ్దం మొదలైన అంశాలను మేధా, శ్రీ లాస్య, యుక్త, పూజ, హేమాన్య, కృతిక, వర్షిణి, సౌజన్య, ప్రియాంక, వేర్నికా, హర్షిత, విజయ మాధవి, సుష్మ, స్వాతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





# తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్ విజయవంతం





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి కళ్యాణ మండపంలో నందు ఎడ్యుకేషన్ ఫెయిర్ ని ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీలు ఒకే వేదికలో పాల్గొనటం విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగం అన్ని వివరాలు తెలుసుకోవటనికి చక్కని అవకాశం మారుతున్నా కాలాన్ని బట్టి విద్యార్థులు కోర్స్ ఎన్నుకోవడం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రములో మల్లారెడ్డి కేఎల్ యూనివర్సిటీ అమిటీ పిపిఎస్ యూ నిమ్స్ యూనివర్సిటీ తో పాటు పలు యూనివర్సిటీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు తారక్ గౌడ్ టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్రావు కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్నకుమార్ పోలీస్ వెంకన్న గౌడ్ నాగరాజు గౌడ్ గణేష్ నాయక్ వెంకీ నాయుడు మురళి గోప ఖమ్మం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ శ్యామ్ రెడ్డి వట్టికొండ శ్రీనివాస్ పలువురు విద్యావంతులు పాల్గొన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న.. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఈరోజు స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్టీఫెన్ వారి సన్నిహితుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు భగత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ దేశం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ గారి వర్ధంతి ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, భగత్ సింగ్ గారి లాంటి వారు చేసిన ప్రాణ త్యాగల ఫలితమే ఈరోజు మనం ఆస్వాదిస్తున్న స్వాతంత్రం అని అన్నారు, ఆయన జీవితం మన ప్రధాని మోదీ కి ,మాలాంటి ఎంతో మంది నాయకులకు స్ఫూర్తి అని, మనం కూడా ఆయన స్ఫూర్తి తో దేశం కోసం దేశా అభివృద్ధి కోసం మనం కూడా ఎంతో కొంత మన బాధ్యతలను నిర్వహించాలన్నారు. ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి, సంవత్సరంలో కనీసం ఒకటి రెండు సార్లైన బ్లడ్ డొనేట్ చేయాలని దీని వలన కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి మనం కూడా చాలా ఆరోగ్యంగా ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి, మరియు వారి సన్నిహితులు పాల్గొన్నారు.

# 39 వ డివిజన్ పల్లా జ్యోతిక రవితేజ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ క్యాంప్

**నల్గొండ ప్రభాత సూర్య :** నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని పల్లా జ్యోతిక రవితేజ అన్నారు. డాక్టర్ పల్లా సతీష్ కుమార్ ఎంబిబిఎస్ ఎఫ్ సి డి వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని 39 వ డివిజన్ గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో నిర్వహించిన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. వివిధ డివిజన్లో నుంచి తరలివచ్చిన ప్రజలు ఈ శిబిరంలో సేవలు పొందారు. వివిధ చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి సేవలందించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోగుల తాకిడి నెలకొంది. అనేక మందికి సేవ లందించిన వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రధానంగా టుడీకో, కళ్ళ పరీక్షలు, స్త్రీలకు వైద్యం,మధుమేహం, హెచ్బీ, ఈసీజీ,బీపీ, షుగర్,పరీక్షలతో పాటు రక్త పరిమాణ శాతం తెలిపే పరీక్ష లను చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, శివ సాయి, చక్రి, తరుణ్, సంపత్, నిఖిల్ రెడ్డి, చందు, భాను, సతీష్ కుమార్, శ్వేత, లక్ష్మీ దుర్గ, 39 డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అడుగులకు మడుగులొత్తుతున్న మోడీ: జాన్ వెస్లీ

## ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులు లిమాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ మార్చి 22:- (ప్రభాత సూర్య):** సామ్రాజ్యవాది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేడు ఇరాన్ దేశంపై జరిగే యుద్ధాన్ని ఆపాలంటూ ప్రధాని మోడీ పార్లమెంటులో తీర్మానం కూడా ప్రవేశపెట్టకుండా ఆయన అడుగులకు మడుగులొత్తుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. నల్లగొండ జిల్లా సిపిఎం సమావేశం మిర్యాలగూడలో సిపిఎం రాష్ట్రయ కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధమారణ కాండ వల్ల ఆయిల్ సంక్షోభం, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు కోలుకోలేని స్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి వ్యతిరేకించిన ట్రంప్ తన ఆధిపత్య ధోరణి మానుకోవడం లేదని ఆయన అన్నారు. ఇదీలా ఉండగా భారత ప్రధాని మోదీ వెనిజులా దేశ పర్యటనకు వెళ్లి అక్కడ అమెరికా జరుపుతున్న యుద్ధాన్ని ఖండించలేదని ఇది శాంతికి భంగం కలుగుతుందని వారు తెలిపారు. దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే విధంగా మోడీ వ్యవహారం ఉన్నదన్నారు. దేశంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంపర్చి దాన్ని 200 రోజులు ఉపాధి కల్పించాల్సి ఉండగా 120 రోజులకు తగ్గించిందన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు కార్మిక కోడ్లుగా పెట్టి వారిలో అభద్రత కల్పించారని ఆయన అన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరిస్తూ భూములను కార్పొరేట్ శక్తులకు అమ్మి కోట్లు కూడబెట్టుకుంటున్నారని అడవిలోనించే గిరిజనులకు అండగా ఉంటున్న మావోయిస్టులను అంతమొందించే విధంగా వారిని ఏరివేత కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆరోపించారు. రాజ్యాంగంలోని లౌకిక పదాన్ని తొలగించనున్నట్లు ఇది భారతదేశ సార్వభౌమత్వానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. తమ పార్టీ లౌకిక శక్తులను కూడగట్టుకుని బిజెపికి వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతున్నదని ఆయన తెలిపారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని దీన్ని ఏమాత్రం సహించబోమని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఉందని పేదలకు ఇచ్చిన వాగ్దానాలు చేయటం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు జరగాలన్నారు. నల్లగొండ జిల్లా ఉద్యమాల జిల్లా అని భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిపి ప్రజాదరణ పొందిన జిల్లా అని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారీ ఐలయ్య, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, వీరపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జాతి జనగణలో బీసీ కుల గణన చేపట్టాలనీ బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో ఢిల్లీ బయలుదేరిన బీసీలు

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభించిన బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్

### కుక్కలను,పులులను లెక్కిస్తారు గానీ బీసీలను లెక్కించరా ?... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**ప్రభాత సూర్య //మాడుగుల పల్లి( మర్చి 22)ప్రతినిధి :** ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా మొదలుకానున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్ తో డిల్లి లోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే దురంతో ఎక్స్ప్రెస్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జండా ఊపి ప్రారంభించారు.కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగణను చేపట్టాలని బీసీలు ఉద్యమాలు చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ఏప్రిల్ 30,2025న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జాతీ జన గణనలో సమగ్ర కులగణన చేపడతామని ప్రకటించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జనగణనలో 33 ప్రశ్నలను రూపొందించి అందులో ఎస్సీ ఎస్టీ కుటుంబాలు ఎన్ని అడిగిన కేంద్ర ప్రభుత్వం బీసీ కుటుంబాల సంఖ్యను విస్మరించడం చాలా బాధాకరమన్నారు.కుక్కలను, పిల్లులను,పులులను లెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కలు తీయకపోవడం బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్జ కృష్ణా కుల్కచర్ల శ్రీనివాసు విక్రం గౌడ్ కనకాల శ్యామ్ మహేష్ యాదవ్ ఈడిగ శ్రీనివాస్ బొల్లేపల్లి స్వామి రావుల కోల్ నరేష్ గూడూరు భాస్కర్ డ్యాగల్ శ్రీనివాస్ వీరస్వామి గజ్జెల సత్యరాజు కేయూ నాగరాజు గౌడ్ కొత్త నరసింహ స్వామి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై కేటీఆర్ కు వినతి



**నల్గొండ ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా గత కెసిఆర్ ప్రభుత్వం బెస్ట్ అవలేబిల్ పథకం ద్వారా విద్యను అందించారు. కానీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యను పట్టించుకోకుండా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆదివారం బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రినివాస్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావుని కలిసి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో బెస్ట్ అవైలబుల్ పథకం ద్వార ఎంపికై చదివే 2000 మంది ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల సమస్యల గూర్చి వివరించి,ఈ సమస్యల పరిష్కారం కోసం అసంబ్లీలో ప్రసావించాలని వినతిపత్రం అందించి కోరడం జరిగింది.దీనికి గౌరవ కే టి ఆర్ స్పందిస్తూ బి ఆర్ యస్ ప్రభుత్వంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల రాకుండా చూసమని చెప్తూ ఈ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడుతానని చెప్పారు,అలాగే రానున్నది బి ఆర్ యస్ ప్రభుత్వమే అని అప్పటి వరకు నిరంతరం మీరు విద్యార్థి నాయకులుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సుచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండ గణేష్, తదితరులు ఉన్నారు

# కోమటి జయరామ్ కి ఎన్టీఆర్ అభిమానుల ఆత్మీయ సన్మానం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ మయూరినగర్ డివిజన్ లో నల్లూరి పట్టాభిరామ్ , నలమటి నారాయణరావు , మండలపు రంగారావు ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిని చేపట్టిన శుభ సందర్భంగా కోమటి జయరామ్ కి ఎన్టీఆర్అభిమానుల ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా గరికపాటి మోహన రావు , రవికుమార్ యాదవ్ , బండ్ల గణేష్ , సారంగపాణి , కిలరి మనోహర్, పుల్లారావు , అడుసుమిల్లి శ్రీనివాస్ రావు మరియు విష్ణువర్ధన్, పి. ఆనందం, ఎ రంగరాజు, వి ఈశ్వరరావు. వి సుబ్రమన్యం, వి సుబ్బరాజు, వి శ్రీనివాస,బి శేషగో రావు, తాళ్లూరి రమేష్, కె.రాజేష్, శేషయ్య, రామకృష్ణ, జె.శ్రీనివాస్, శివ ప్రసాద్,సురేష్ బాబు, బి.వాసుకేశ్వరావు, ప్రభు,దినకర్, నాగేంద్ర, భాస్కరావు, సతీష్ యాదవ్,ముఖ్య నాయకులు మరియు అభిమానులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.






# ఫోటోగ్రఫీలో స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకున్న భట్టు ఉపేందర్

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిది):** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మి పురం కి చెందిన ఫోటోగ్రాఫర్ భట్టు ఉపేందర్ స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకున్నారు. నిన్న ఖమ్మంలో మొగిలి ఎంఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఖమ్మం రామగిరి ఫంక్షన్ హాల్ లో ఫోటోగ్రఫీ రంగంలో అందించిన సేవలకు గాను ఆయనకు స్వర్ణ నంది పురస్కారం తో పాటు మేమెంటో అందుకున్నారు. ఈ అవార్డు ప్రధానం చేసిన వారిలో మొగిలి నాగ సాయి తెలంగాణ ఉద్యమకారుల పూర్వం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పాలకుర్తి కృష్ణ మూసా అలీఖాన్ కవులు కళాకారులు సినీ నటులు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# శాఖాహారం అమృతహారం



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కేంద్రంలో పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ బ్రహ్మర్షి పితామహా ప్రతిజీ వారి సహకారంతో ఆదివారం నల్గొండ శ్రీ సద్గురు సదానంద పిరమిడ్, శ్రీ గణేష్ పిరమిడ్ ద్వితీయ వార్షికోత్సవం బోయవాడ ధ్యాన కేంద్రం భారీగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా దామోదర్ మహాస్వామి, కడ్తాల్ పిరమిడ్ ట్రస్ట్, భూపతి రాజు ధ్యాన గద్దర్, భూసాని జగదీశ్వర్ రెడ్డి మాట్లాడారు. హింస చోడో హంస పకడో, జీవించు జీవించు నీవు, పక్షులను చంపి వండుకు తినేవాడు వసుధ చండాలుడు, జీవులను చంపి జీవులకు పెడితే పాపంలో చిక్కుకుంటారు, ఈ సృష్టిలో ఏ జీవిని చంపే హక్కు ఎవరికీ లేదు, అహింస ద్వారానే ధర్మం ధర్మం ద్వారానే ఆరోగ్యం ఆనందం ధ్యానంతో శాంతి ధ్యాన కుటుంబంతో ప్రశాంతి ధ్యాన కేంద్రాలతో విశ్వశాంతి అని తెలిపారు. ధ్యానంతో లాభాలు సందర్భంగా గుర్తు చేశారు ధ్యాన సాధన ద్వారా శారీరక మానసిక అనారోగ్యాలైన బీపీ షుగర్ చర్మవ్యాధులు డిప్రెషన్ వెన్నునొప్పి క్యాన్సర్ గుండె నొప్పి వంటి సంస్థ వ్యాధులు తగ్గుతాయని జ్ఞాపకశక్తి ఏకాగ్రత బుద్ధి కుశలత మానసిక ప్రశాంత మొదలైన పెరగడంతో పాటు దుర్గుణాలు, దురలవాట్లు కూడా పోగొట్టుకోవచ్చని గుర్తు చేశారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాసని తెలిపారు. ప్రతి ఒక్కరు శాఖాహారిగా ఉండి ఒక జీవిని మరొక జీవిని చంపకూడదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాగర్ సతీష్ బాబు శివకుమార్, పి ఎం సి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సాహితీ లెజెండ్ లెనిన్ శ్రీనివాస్ కి స్వర్ణ నంది ఉగాది పురస్కారం




**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లాకి చెందిన ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకున్నారు. నిన్న ఖమ్మం రామగిరి ఫంక్షన్ హాల్ లో మొగిలి అండ్ ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి స్వర్ణ నంది ఉగాది పురస్కారాలు అందించారు. నిన్న లెనిన్ శ్రీనివాస్ కు స్వర్ణ నంది పురస్కారంతో పాటు మెమొంటో అందుకున్నారు.లెనిన్ శ్రీనివాస్ వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. ఇప్పటి వరకు ఆరు పుస్తకాలను ముద్రించి ఆవిష్కరించారు.వీరిని ఖమ్మం సాహితీ లెజెండ్ అని ప్రశంసిస్తూ ఉంటారు. అనేక మంది బాల కవులను వర్ధమాన కవులను ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగే అనేక సాహిత్య కార్యక్రమాలకు పరిచయం చేశారు. కవి లెనిన్ శ్రీనివాస్ ను జనవరి 4వ తేదీన త్రిపుర రాష్ట్ర గవర్నర్ డాక్టర్ నల్లు మహీంద్రా సేన రెడ్డి కర్ణాటక మాజీ స్పీకర్ రమేష్ కుమార్ ఆంధ్ర రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రపంచ తెలుగు మహాసభల్లో విశిష్ట సాహిత్యం వేదికగా ప్రశంసించారు.అనేక మందికి సాహిత్య పుస్తకాలు ఉచితంగా అందజేశారు. అనేక సాహితీ మిత్రులకు హితబోధికంగా ఆర్థిక సహాయం చేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు పొందారు. సాహిత్యంతో పాటు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# 23న భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ల వర్ధంతి విద్యార్థులు, యువకులు ఘనంగా జరపాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్
## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్




**మిర్యాలగూడ , మార్చి 22:-( ప్రభాత సూర్య) :** డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా నల్లగొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 23న అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి అన్ని గ్రామాల్లో నిర్వహించాలన్నారు. అనంతరం డివైఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వారిని డిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి తప్ప భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాలను ప్రచారం చేయడానికి జంకుతున్నాయన్నారు. 23 సంవత్సరాల వయస్సులో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు తృణప్రాయంగా పెట్టిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ లకు భారత రత్న అవార్డు ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం జంకుతున్నారు . భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో నేటి సమాజంలో విద్యార్థులు, యువకులు వారి ఆశయ సాధనకు ముందుకు తీసుకు పోవడం కోసం పెద్ద ఎత్తున విద్యార్థి, యువజన సంఘాలు బలమైన పోరాటాలు నిర్వహించి విద్యార్థి, యువకులతో నిజమైన దేశభక్తి పెంపోందేవిధంగా చూడాలన్నారు. అమరవీరులు భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, ఆన్ లైన్ బెట్టింగ్లకు దూరంగా వుంటూఉన్నత స్థానాల్లో ముందుకు పోయే విధంగా పోటి ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని చదువు కునే నేటి, విద్యార్థులు యువకులు ఆవిధంగా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శ్రీనునాయక్ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, కోరే రమేష్, మారుపాక కిరణ్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ పాల్గొన్నారు.



## సిఎం వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించిన ఎమ్మెల్సీ శంకర్

**మిర్యాలగూడ , మార్చి 22:-( ప్రభాత సూర్య):** సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామం నుండి వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మొదటి విడత నిధుల విడుదల, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రైతులను ఉద్దేశించి ప్రసంగాన్ని ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించగా మిర్యాలగూడ రైతు వేదిక నుండి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఏడిఏ డి.సైదానాయక్, ఉద్యానవన శాఖాధికారి నసిమామెహరిన్ వీక్షించారు. ఏఈఓలు రమేష్, షఫీ, గోపి, జ్యోతి, అఫ్రీన్, మండల సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆలేరు నుంచి హైదరాబాద్‌కు సముద్రంల కల్పన ఆధ్వర్యంలో మహిళల ఆధ్యాత్మిక యాత్ర.....




**ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నుంచి మహిళలు హైదరాబాద్‌కు ఆధ్యాత్మిక యాత్రగా బయలుదేరారు. సముద్రాల కల్పన ఆధ్వర్యంలో వాసవి మాత పరణయం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి కృపతో ఈ యాత్రను చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఈ యాత్రను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. యాత్రకు ముందు మహిళలు అమ్మవారిని ప్రార్థించి, విజయవంతంగా కార్యక్రమం పూర్తయ్యేలా ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా మహిళల్లో భక్తి, ఉత్సాహం కనిపించింది.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మార్చి 22(ప్రభాత సూర్య): మునుగోడు మండలములోని సోలిపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మురళీకృష్ణ మానస దంపతుల కుమార్తె హన్సిక కుమారుడు హర్షిత్ గౌడ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం వైభవంగా జరిగింది.మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు..వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు విద్య వైద్య ఉపాధితో పాటు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు శ్రీ దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు.పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య వైద్య ఉపాధితో పాటు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు హెల్త్ క్యాంపు మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు. అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది. నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000/- వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ బండారు శీను యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ వీరభద్రం మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి కందుల రమాదేవి రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ నాగేశ్వరరావు అప్పారావు పారుపల్లి సత్యనారాయణ దేవరశెట్టి సత్యనారాయణ ముసునూరు రామారావు వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు రమేష్ బాబు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకి వీరమల్ల శ్రీశైలం గౌడ్ ఐదు లక్షలు. వీరాళం అందజేశారు




**గట్టుపల్ ప్రభాకర్ సూర్య మార్చి.22:**గట్టుప్పల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ రూ.5 లక్షల రూపాయలు పాఠశాల సమితి అధ్యక్షులు యిడం శ్రీనివాస్ కు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన 10 మంది నిరుపేద మహిళలకు నాప డైరెక్టర్స్ చిప్ప ప్రభాకర్, యిడం శ్రీనివాస్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థి, విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాథం, ఎన్వికె విశ్వేశ్వరరావు, గోలి గురునాథం, బొడిగ వెంకటేష్, దోర్నాల అంజయ్య, సురేందర్ రెడ్డి, బావండ్ల వినయ్ కుమార్, రాపోలు రవీందర్, గాజుల అనిల్, భావండ్ల శ్రీనివాస్, గంజి రాములు, గంజి శంకర్, కొంగరి నరహరి, కర్నాటి శ్రీనివాస్, చెరుపల్లి శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పాసికంటి శ్రీనివాస్ కు రాష్ట్రస్థాయి పురస్కారం.....




ఆలేరు మార్చి 21 ప్రభాత సూర్య.: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టి ఆర్ పి ఎస్) రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాలు 2026 లభించింది. తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పద్మశాలి టెక్స్టైల్, లైఫ్ స్టైల్, వి ఎం ఎన్, టిఆర్పిఎస్ , జాతీయ చేనేత ఐక్యవేదిక సంస్థలు సంయుక్తంగా సేవా సంఘంలో కృషిచేసిన వారికి అందజేసే ఈ రాష్ట్రస్థాయి పురస్కారాన్ని హైదరాబాద్ ఎల్బీనగర్ కె.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమంలో ప్రముఖ చలనచిత్ర నటులు , మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ఈ అవార్డును శ్రీనివాస్ కు అందజేశారు. రాష్ట్రస్థాయి అందుకున్నందుకు శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మరియు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు వీర మోహన్, అలాగే ఎక్స్పో నిర్వాహకులు మార్త రమేష్, ఇప్పలపల్లి రమేష్, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# ఖమ్మం లో ఘనంగా శాలివాహన జయంతి ఉత్సవాలు







**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆధ్వర్యంలో యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు ఖమ్మం పట్టణం కొలిచలం బ్రహ్మయ్య నివాసం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన అధ్యక్షుడిగా గుమ్మడిదల వెంకటనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. శాలివాహన చక్రవర్తికి పూలమాలవేసి శాలివాహన కుల బంధువులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలువురు కుల సేవా పరులను గుర్తించి వారికి శాలివాహన సేవ పురస్కారాలను ప్రధానం చేశారు. కార్యక్రమం లో కేఎస్పి అధ్యక్షులు మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరం కలిసికట్టుగా మన భవిష్యత్తుని నిర్మించుకోవాలని రాజకీయ విద్య రంగాలలో మంచిగా రాణించాలి అని అన్నారు. టీజెఏస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాదం మాట్లాడుతూ రాజకీయాలలో కూడా శాలివాహన కులబంధువులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ శాలివాహన జయంతి ఉత్సవాలు నిర్వహించడం సేవా పరులకి పురస్కారాలు ఇవ్వడం వారి సేవ ని గుర్తించడం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో మల్లెల ఉషారాణి, కొలిచలం గీత ,గంగాధర వీరయ్య, దరిపల్లి వెంకట నారాయణ ,దామోదర కుమార స్వామి , బాడిశ లింగమూర్తి, గుమ్మడిదల సుబ్బారావు ,బొడ్డుపల్లి వేణు ,వన్నపరుపు హరినాథ్ బాబు, కుదురుపాక నరసయ్య , కొలిచలం సామి ,విలసాగరం వెంకటేశ్వర్లు , దరిపల్లి కిరణ్, పాటిబండ్ల రామకృష్ణ , పొనుగోటి లక్ష్మణ్ ,మల్లెల లక్ష్మీపతి ,చెరుకుపల్లి ఉపేందర్, విలసాగరం వెంకటేశ్వర్లు , తీగుళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.